ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం28 అక్టోబర్ 2026

కాంగ్రెస్‌కు బ్యాలెట్ తోనూ "జీరో" సీట్లు.. ప్రధాని మోదీ సెటైరికల్ పోస్ట్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28



: నాలుగు రాష్ట్రాలు.. 28 ఎమ్మెల్సీ సీట్లు.. కాంగ్రెస్‌కు మాత్రం ఒక్కటీ దక్కలే.. బీహార్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బోణీ కొట్టలేకపోయింది. కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ఉన్నా.. నాలుగు స్థానాలూ బీజేపీ--జేడీయూ ఖాతాలో పడ్డాయని వచ్చిన ఫలితాలపై ప్రధాని మోదీ సోషల్ మీడియాలో సెటైర్ వేశారు. "కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలిచిందో ఊహించండి?" అంటూ ఎమోజీతో పోస్ట్ పెట్టారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపర్లతోనే జరిగాయని ప్రస్తావిస్తూ.. ఈవీఎంలపై కాంగ్రెస్ గతంలో చేసిన విమర్శలను పరోక్షంగా గుర్తుచేశారు.



తెలంగాణకు ఎల్లో అలర్ట్!

2లో..

తెలంగాణపై తుఫాన్ ఎఫెక్ట్..
ఏడు జిల్లాలకు వాన అలర్ట్ !



2లో..

ఓటర్ల పేర్ల తొలగింపుపై సుప్రీం సీరియస్ ..
సర్ గడువు పెంచుతామన్న ఈసీ!



2లో..

కేంద్ర కేబినెట్ నాలుగు కీలక నిర్ణయాలు



3లో..

రూ.20 లక్షల బ్యాగ్ చోరీ..
రూ.20 కచోరీ ప్లేటు మాత్రం వదిలేయలే!

- గజ్వేల్‌లో ఎమ్మెల్యే గురి.. ఉత్తర తెలంగాణలో ఎంపీ బరి!
- 2004 ఫార్ములాకు 2029లో రీచార్జా?
- ఒక్క దెబ్బకు రెండు టార్గెట్లు.. స్టేట్‌లో పవర్, ఢిల్లీలో ఫైటా?
- బాస్ బరిలో దిగితే.. లెక్కలన్నీ తలకిందులేనా !
- గులాబీ దళపతి ధమాకాపై పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ చర్చ!



కేసీఆర్ మాస్టర్ ప్లాన్.. మళ్లీ గులాబీ

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: తెలంగాణ పాలిటిక్స్‌లో మళ్లీ గులాబీ బాస్ కేసీఆర్ పేరు మార్మోగుతోంది..ఓటమితో కథ ఖతం అనుకుంటే పారపాటే.. అసలు సినిమా ముందుందా అన్నట్టుగా 2029 ఎన్నికలపై కొత్త చర్చ మొదలైంది. గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా, ఉత్తర తెలంగాణలో కీలక పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా కేసీఆర్ బరిలోకి దిగుతారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.!

సునామీనా?

2004 ఫార్ములా.. మళ్లీ రిపీట్ చేస్తరా?

2004లో కరీంనగర్ ఎంపీగా, సిద్దిపేట ఎమ్మెల్యేగా పోటీ చేసిన కేసీఆర్ వ్యూహం తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపునిచ్చింది.రాష్ట్రంలో పార్టీని మళ్లీ బలోపేతం చేసి, అధికార పీఠంపై కన్నేయాలన్నది గులాబీ శ్రేణుల ఆశగా కనిపిస్తోంది.ఉద్యమ కాలం నుంచి పార్టీకి అండగా నిలిచిన ప్రాంతంలో కేసీఆర్ పోటీ చేస్తే కేడర్‌లో కొత్త జోష్ వస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయనే చర్చ నడుస్తోంది.

స్టేట్‌లో పవర్..సెంటర్‌లో సౌండ్!

కేసీఆర్ ఎమ్మెల్యేగా, ఎంపీగా రెండు చోట్ల పోటీ చేస్తారన్న ప్రచారం నిజమైతే.. దాని వెనుక రాష్ట్ర రాజకీయాలతో పాటు ఢిల్లీ పాలిటిక్స్‌లోనూ బీఆర్ఎస్ ప్రభావం పెంచాలన్న లక్ష్యం ఉందా..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ స్థానాల్లో పట్టు సాధించడంతో పాటు పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించాలన్నది గులాబీ శ్రేణుల ఆకాంక్షగా చెప్పొచ్చు.

సెంటిమెంట్ వర్కవుట్ అవుతదా..సీన్ సితారేనా?

2004 నాటి రాజకీయ పరిస్థితులు ఇప్పుడు లేవు... కానీ మారిన సమీకరణాలు, ప్రత్యర్థుల బలం, ప్రజల ప్రస్తుత మూడ్.. ఇవన్నీ కేసీఆర్ ముందున్న అసలు పరీక్షలు. పాత ఫార్ములాకు కొత్త పాలిష్ ఇచ్చి గులాబీ జెండాకు మళ్లీ జోష్ తెస్తారా? లేక కొత్త వ్యూహంతో ముందుకొస్తారా?..2029 ఎన్నికలకు ఇంకా టైముంది సాబ్.. కానీ గులాబీ బాస్ పేరు చుట్టూ మొదలైన ఈ డబుల్ ఫైట్ చర్చ మాత్రం ఇప్పుడే పొలిటికల్ హీట్ పెంచుతోంది.అయితే అధికారిక ప్రకటన వచ్చేదాకా ఇది ప్రచారంగానే చూడాలె.



పటేల్ నగర్‌లో ఆటో అన్నల దబ్బాత్..

ఎమ్మెల్యే కాలేరు చేతుల మీదుగా కేజీఎన్ స్టాండ్ షురూ

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 28:

అంబర్‌పేట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో ఆటో కార్మికులతో కలిసి కేజీఎన్ ఆటో యూనియన్ కొత్త స్టాండ్‌ను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గ్రాండ్ గ షురూ చేసిండు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఆటో అన్నల కష్టాలు నాకు తెలుసు, మీ సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం, కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరేలా ఫుల్ సపోర్ట్ ఇస్తామని పక్కా మాట ఇచ్చిండు.ఈ క్రిరాక్ ప్రోగ్రామ్‌లో మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, అంబర్‌పేట ఇన్ స్పెక్టర్ టి. కిరణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ కౌశిక్, బీఆర్ఎస్ లీడర్లు పాల్గొని జోష్ నింపిర్రు..



కరువు కాటేస్తాంది.. ఎల్‌నినో టెన్షన్ పెడ్తాంది!

అఖిలపక్షం సజెషన్స్‌తో సర్కార్ యాక్షన్ ప్లాన్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28:

తెలంగాణలో ఎల్ నినో పరిస్థితులపై సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన అఖిలపక్ష మీటింగ్ జరిగింది. ఎల్‌నినో ఎఫెక్ట్‌తో 365 మండలాల్లో కరువు ఛాయలు, పంటల నష్టం, డ్రింకింగ్ వాటర్, సాగునీరు, కరెంట్ డిమాండ్‌పై లీడర్లు సీరియస్ డిస్కషన్ చేశారు. ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి, సీతక్కతో పాటు బీఆర్ఎస్ నేతలు వినోద్ కుమార్, నిరంజన్ రెడ్డి, ఎల్. రమణ తదితరులు అటెండ్ అయ్యారు. కరువు పీడిత ప్రాంతాలకు రిలీఫ్, ముందస్తు చర్యలపై పార్టీల సలహాలు తీసుకున్న సర్కార్.. నెక్ట్ యాక్షన్ ప్లాన్‌పై ఫోకస్ పెట్టింది.

జర్నలిస్టులే సమాజానికి ఆక్సిజన్.. వాళ్ల బతుకులకే లేదు ప్రొటెక్షన్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28:



మనిషికి ఆక్సిజన్ ఎట్లనో.. సమాజానికి జర్నలిజం అట్లనే.. అంటూ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశాండు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఐఎఫ్ డబ్ల్యూజే 76వ ఫౌండేషన్ డే సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడిండు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, వెల్ఫేర్ స్కీమ్స్ అందాలని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళ్తానన్నారు. పెట్టుబడిదారుల చేతుల్లో మీడియా ఉండటంతో నిజాలకు విలువ తగ్గిందని విమర్శించిండు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య జర్నలిస్టుల రక్షణ చట్టం, పెన్షన్ స్కీమ్, నేషనల్ మీడియా కమిషన్ కోసం పోరాటం కొనసాగుతుందన్నారు. సీనియర్లు టి. ఉడయవర్లు, నందిరాజు రాధాకృష్ణ, అద్దంకి శ్రీరామ కుమార్, సిబి లక్ష్మి, యర్రమిల్లి రామారావును సన్మానించిర్రు. లీడర్లు తన్నీరు శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్, వి. రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్, పి. ఆనందం, కె. పాండురంగారావు పాల్గొన్నరు.

హైదరాబాద్‌లో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ వావొద్దు.. సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28



: సిటీలో వాటర్ ప్రాబ్లమ్ అస్సలు రాకూడదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో జరిగిన హై-లెవెల్ మీటింగ్‌లో ఎల్ నినో ఎఫెక్ట్‌ను తట్టుకునేలా ఎస్టీపీలు ఫుల్ కెపాసిటీతో రన్ కావాలని ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్‌ను సెక్రటేరియట్, మెట్రో, పార్కులు, కన్‌స్ట్రక్షన్ వర్క్స్, డేటా సెంటర్లకు మళ్లించి పక్కాగా యూజ్ చేయాలన్నారు. హైడ్రా నిఘాలో వాటర్ ట్యాంకర్ల ట్రాకింగ్, కమాండ్ కంట్రోల్ లింక్ ఉండాలని స్పష్టం చేసిండు..



"లోక్ తంత్ర బచావో.. అరాచకతా హఠావో.. అమిత్ షా టూర్‌తో బీజేపీ కిర్రాక్ జోష్!"

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 28

:లంకల దీపక్ రెడ్డి అధ్యక్షతన, గౌతమ్ రావు చీఫ్ గెస్ట్‌గా బర్కత్ పుర ఆఫీసుల బీజేపీ సన్నాహక సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఓటు చోరీ డ్రామాలను తిప్పికొట్టేలా నవంబర్ 2న అమిత్ షా ఆధ్వర్యంలో హైదరాబాద్ మహా పాదయాత్రను సక్సెస్ చేద్దామని పిలుపునిచ్చారు. ఈ మీటింగ్‌లో కృష్ణ యాదవ్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, ఏడెల్లి అజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, వెంకట్ స్వామి, కృష్ణ గౌడ్, ప్రశాంత్, సందీప్, రమేష్, శ్యామ్, గంగరాజు, రాహుల్, పవన్, సుప్రియ, సూర్య ప్రకాష్, బంగారి ప్రకాష్, జ్యోతి, అంబేద్కర్, భరత్, రాఘవ రెడ్డి, జబ్బార్ తదితర నేతలు పాల్గొన్నరు

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/



మార్కెట్‌కు నష్టాల షాక్..

చివర్లో ఆటో, బ్యాంకుల బ్యాక్ !

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28:

దేశీ స్టాక్ మార్కెట్‌లో ఇవాళ నష్టాల దందా నడిచింది.. సెన్సెక్స్ 353 పాయింట్లు పడి 73,246 దగ్గర క్లోజ్ కాగా, నిఫ్టీ 51 పాయింట్లు కోల్పోయి 22,699 వద్ద ఆగింది. మధ్యలో భారీగా పడిపోయిన మార్కెట్లు, లాస్ట్ సెషన్‌లో ఆటో, బ్యాంకింగ్ షేర్ల కొనుగోళ్లతో కొంత రికవరీ అయ్యాయి. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు మాత్రం డౌన్! మొత్తానికి మార్కెట్ మూడ్ డౌన్.. నష్టాలకు కొంత బ్రేక్ పడ్డది..

ఏపీకి వాన గండం..
ఏడు రోజులు అలర్ట్ ..
తీరం వెంబడి గాలి జోరు!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28:

ఆంధ్రప్రదేశ్‌లో 'అర్నబ్' తుపాను ఎఫెక్ట్‌తో వానలు దంచికొడ్తున్నయ్.. కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదముంది. రాయలసీమలోనూ నాలుగు రోజులు ఉరుములు, మెరుపులతో వర్షాలు పడొచ్చట. సీఎం చంద్రబాబు పరిస్థితిని సమీక్షిస్తుండగా, అధికారులు అలర్ట్‌లో ఉన్నారు. తీరం జనం జాగ్రత్త.. అనవసరంగా బయటకు పోకండి భాయ్!

తెలంగాణపై తుఫాన్ ఎఫెక్ట్..
ఏడు జిల్లాలకు వాన అలర్ట్ !



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28:

ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో వానల ముచ్చట షురూ అయ్యే సూచనలున్నయ్.. భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు పడొచ్చని హెచ్చరికలున్నయ్. గంటకు 40 కిలోమీటర్లలోపు ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉందట. చెట్ల కింద, కరెంటు స్తంభాల దగ్గర నిలబడొద్దు భాయ్.. వాతావరణ అప్‌డేట్స్ చూస్తూ సేఫ్‌గా ఉండుండ్రి..

ఢిల్లీ రైలు పంచాయితీ..

రైల్వే నిలయం దగ్గర కాంగ్రెస్ ధర్నా !

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28:

నవంబర్ 1న ఢిల్లీలో 'ఓట్ బచావో--దేశ్ బచావో' ర్యాలీకి స్పెషల్ ట్రైన్లు కావాలన్న తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్‌కు దక్షిణ మధ్య రైల్వే నో చెప్పిందట..దీంతో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు రైల్వే నిలయం దగ్గర ధర్నాకు దిగారు. నినాదాలతో హంగామా నడవగా, పోలీసులు నేతలను అదుపులోకి తీసుకుని సికింద్రాబాద్ మార్కెట్ పీఎస్‌కు తరలించారు. అడ్డంకులెన్ని వచ్చినా ఢిల్లీకి పోతామంటున్నరు కాంగ్రెస్ నేతలు. మొత్తానికి రైలు పంచాయితీతో పొలిటికల్ హీట్ పెరిగిందన్నమాట..





ఓటర్ల పేర్ల తొలగింపుపై సుప్రీం సీరియస్ ..
సర్ గడువు పెంచుతామన్న ఈసీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28:

ఢిల్లీ ఓటర్ల జాబితాలో లక్షల పేర్లు ఎగిరిపోవడంపై సుప్రీంకోర్టు ఈసీని గట్టిగానే ప్రశ్నించింది.. ఇప్పటికే ఓటర్లుగా ఉన్నోళ్లు చిరునామా మారితే మళ్లీ ఫామ్-6 ఎందుకు పెట్టాలంటూ నిలదీసింది. ఫామ్-8 ద్వారా చిరునామా మార్పుకు అవకాశం కల్పించాలని సూచించింది. అక్టోబర్ 30తో ముగిసే అభ్యంతరాల గడువును పొడిగిస్తామని ఈసీ హామీ ఇచ్చింది. ఢిల్లీలో 1.45 కోట్ల ఓటర్లలో ముసాయిదా జాబితా నుంచి 47.57 లక్షల పేర్లు తొలగించారు. తుది జాబితా డిసెంబర్ 4న విడుదల కానుంది. ఓటు హక్కుకు ఢోకా పడొద్దు.. పేర్ల తొలగింపులో పక్కా జాగ్రత్త ఉండాలన్నదే కోర్టు మాట!



కేంద్ర కేబినెట్ నాలుగు కీలక నిర్ణయాలు

ఖజానా నుంచి రూ.29,267 కోట్ల జోరు..
ఉద్యోగులకు డీఏ, పల్లెలకు డెవలప్‌మెంట్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28:

ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ నాలుగు కీలక నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కంటైనర్ తయారీకి రూ.10,000 కోట్లు, క్రీడా వస్తువుల పరిశ్రమకు రూ.1,856 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.7,395 కోట్లు కేటాయించింది. కేంద్ర ఉద్యోగుల డీఏ, పెన్షనర్ల డీఆర్ కోసం మరో రూ.10,016 కోట్లు కేటాయించింది. నాలుగు నిర్ణయాలకు కలిపి మొత్తం రూ.29,267 కోట్ల నిధులు ప్రకటించింది.

దేశీయ తయారీకి ఊపు, పల్లెల అభివృద్ధికి తోడ్పాటు, ఉద్యోగులు--పెన్షనర్లకు భత్యాల భరోసా ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్ ..
నాలుగు రాష్ట్రాల్లో జోరో?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28:



నాలుగు రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు కాంగ్రెస్‌కు నిరాశ మిగిల్చాయ్ .. యూపీ, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటకలో ఒక్క సీటు కూడా గెలవలేదన్నది రాజకీయంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బీజేపీ--జేడీఎస్ కూటమి నాలుగు స్థానాలు కైవసం చేసుకుంది. బెంగళూరు ఉపాధ్యాయ స్థానంలో జేడీఎస్ అభ్యర్థి ఏపీ రంగనాథ్, కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ పుట్టన్నపై గెలిచారు. యూపీలో బీజేపీ, ఎస్పీ మధ్య పోటీ సాగగా, బీహార్‌లో ఆర్జేడీ, బీజేపీ, జేడీయూ, జనసూరజ్ అభ్యర్థులు విజయాలు సాధించారు. మహారాష్ట్రలోనూ కూటముల మధ్య పోటీ కొనసాగింది. ఈ ఫలితాలు కాంగ్రెస్ ఎన్నికల వ్యూహంపై కొత్త చర్చకు తెరలేపాయ్

ఇరాన్ డీల్‌కు రెడీ అంటోంది..
చర్చలకు కావాలనే బ్రేకులేస్తోంది: ట్రంప్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28:



ఇరాన్‌తో యుద్ధం ఎప్పుడు ఆపాలో డెసిషన్ తనదేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తేల్చిచెప్పారు.. అమెరికాతో ఒప్పందానికి ఇరాన్ ఆసక్తిగా ఉన్నా, చర్చలను కావాలనే ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. అమెరికా మధ్యంతర ఎన్నికల కోసం ఇరాన్ వేచి చూస్తోందేమోనని వ్యాఖ్యానించారు. టెక్సాస్ ర్యాలీలోనూ ఇరాన్‌పై ఘాటు విమర్శలు చేశారు. 1979 నుంచే ఇరాన్ అమెరికాపై పోరాటం చేస్తోందని, గత నాయకులు సమస్యను పరిష్కరించలేకపోయారని ఆరోపించారు. డీల్ ఎప్పుడు కుదురుతుందో.. యుద్ధానికి ఎప్పుడు ఫుల్‌స్టాప్ పడుతుందో.. ట్రంప్ మాటలతో అంతర్జాతీయంగా ఉత్కంఠ పెరుగుతోందీ



తెలంగాణలో ఐపఎస్‌ల బదిలీల దుమారం..శాఖలు మారిన సీనియర్ ఆఫీసర్లు !

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28:

తెలంగాణ సర్కార్ ఐపీఎస్ అధికారుల శాఖల్లో భారీ మార్పులు చేసింది.. జయేశ్ రంజన్‌కు పర్యావరణ, అటవీ శాఖ బాధ్యతలు అప్పగించగా, వికాస్ రాజ్‌కు విద్యుత్ శాఖ కేటాయించారు. నవీన్ మిట్టల్‌కు పంచాయతీరాజ్, వాణి ప్రసాద్‌కు క్రీడా శాఖ బాధ్యతలు ఇచ్చారు. సర్ఫరాజ్ అహ్మద్‌కు జీహెచ్ఎంసీ సహా పలు మున్సిపల్ కార్పొరేషన్ల ప్రత్యేక అధికారి బాధ్యతలు అప్పగించారు. ఇతర సీనియర్ అధికారులకూ కొత్త పోస్టింగులు, అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తానికి సచివాలయంలో బదిలీల సందడి షురూ అయిందన్నమాట..

మూసీ మీటింగ్‌కు నో ఎంట్రీ..
బీఆర్ఎస్ నేతలకు హౌస్ అరెస్ట్ !

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28



:మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు పోనీయకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారంటూ హరీశ్‌రావు ఫైర్ అయ్యారు .. శ్రీనగర్ కాలనీలో సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలను పోలీసులు ఇంటికే పరిమితం చేశారని పార్టీ ఆరోపించింది. రూ.1.50 లక్షల కోట్ల ప్రాజెక్టు పేరుతో కమిషన్ల దందా సాగుతోందంటూ హరీశ్‌రావు విమర్శించారు. కేటీఆర్ కూడా ఈ చర్యను ఖండించారు. ప్రజాభిప్రాయానికి బ్రేకులా.. ప్రతిపక్షానికి తాళాలా? అంటూ గులాబీ నేతల గరం గరం ప్రశ్నలు గుప్పిస్తుర్రు..

ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు హైకోర్టు రిలీఫ్ .. పాస్‌పోర్ట్‌పై స్టేటస్ కో!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28:

ఫార్ములా ఈ రేస్ నిధుల కేసులో కేటీఆర్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట దొరికింది.. పాస్‌పోర్ట్ స్వాధీనం చేసుకోవాలన్న ఏసీబీ లేఖతో జారీ అయిన నోటీసులపై యథాతథ స్థితి కొనసాగించాలని కోర్టు ఆదేశించింది. ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు నోటీసులిచ్చి కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలంది. తదుపరి విచారణను నవంబర్ 6కు వాయిదా వేసింది. ప్రస్తుతానికి పాస్‌పోర్ట్‌పై చర్యలకు బ్రేక్ పడినట్టే..

సర్కారు సేవలకు ఏఐ సాక్షం..ఆఫీసుల చుట్టూ తిరిగే తిప్పలకు చెక్ !



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28

:తెలంగాణలో ప్రభుత్వ సేవల స్పీడు పెంచేందుకు 'ఏఐ సాక్షమ్'కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు.. హైదరాబాద్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో ప్రారంభమైన ఈ కార్యక్రమంతో రైతులు, పింఛనుదారుల ఆఫీసుల చక్కర్లు తగ్గించడమే టార్గెట్. సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగం, విద్యుత్ డిమాండ్ అంచనాల్లో ఏఐని వాడుకోవాలన్నారు. అయితే డేటా భద్రత, సమాచార ధ్రువీకరణ, మనిషి పర్యవేక్షణ తప్పనిసరని స్పష్టం చేశారు. టెక్నాలజీకి గ్రీన్ సిగ్నల్.. ప్రజలకు సేవలు ఫాస్ట్ ట్రాక్‌లో రావాలన్నదే అసలు లెక్క..

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

నామినేషన్లలో హౌస్ హీటు.. జడ్జీల మధ్యనే అసలు ఫైటు!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 28:

బిగ్‌బాస్ తెలుగు హౌస్‌లో ఎనిమిదో వారం నామినేషన్లు ఫుల్ టెన్షన్ భాయ్.. ఎల్లో లెవల్ వాళ్ల ఎంట్రీతో గేమ్‌లో కొత్త ట్విస్టు.. జడ్జీల మధ్యనే పంచాయితీ షురూ అయ్యింది. నరేష్--వర్షిణి మధ్య మాటల వార్, కామన్ సెన్స్ కౌంటర్లతో హౌస్ హీటెక్కింది. శివ్, సుధీర్, వంశీ, రాంప్రసాద్‌ల నామినేషన్లతో దుమారం రేగింది. రెండు రోజుల హంగామా తర్వాత ఝాన్సీ, రోహిత్, రామకృష్ణ, సుధీర్, రాంప్రసాద్, వర్షిణి, శివ్, వంశీ నామినేషన్లలో నిలిచారు. మొత్తానికి బిగ్‌బాస్ హౌస్‌లో డ్రామా ఫుల్.. టెన్షన్ డబుల్, ఫ్యాన్స్‌కు మస్త్ మజా..



రాయల్ బ్లూలో హాయిల్ జిల్వా.. ఫ్యాన్స్ ఫిదా ఫిల్ ఖుష్ !


ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 28:

రాయల్ బ్లూ జంప్‌సూట్‌లో పాయల్ రాజ్ పుత్ అదరగొట్టేసింది భాయ్.. తాజా ఇండోర్ ఫోటో షూట్ లో అమ్మడి స్టైలిష్ పోజ్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నరు. బ్లూ డ్రెస్‌లో బ్యూటీ స్టైల్ కా కాంబినేషన్‌తో సోషల్ మీడియాలో అందరిని తనవైపునకు తిప్పుకుంటోంది. మొత్తానికి పాయల్ లుక్ మామూలుగ లేదురా సాబ్.. ఫుల్ కిర్రాక్!

బంగారు లెహంగాలో ప్రకృతి కిర్రాక్..చూపులన్నీ ఆమెవైపే భాయ్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 28:

మెరిసే కాంస్య-బంగారు లెహంగాలో ప్రకృతి పావని అదరగొట్టింది.. పండుగ సందడి నడుమ సాయంకాలపు ఫొటోల్లో క్లాసిక్ అందంతో కట్టిపడేసింది. సంప్రదాయ దుస్తుల్లో అమ్మడి మెరుపులు చూసి అభిమానులు ఫిదా అయితున్నరు. మొత్తానికి ప్రకృతి అందం మామూలుగ లేదురా భాయ్.. పండుగ కళకు తోడు గ్లామర్ జల్వా తోడైంది.





టేల్ కలర్‌లో నుపుర్ .. ఫ్యాన్స్ ఫిదా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 28

స్వచ్ఛమైన నీలి ఆకుపచ్చ జలాల్లో నుపుర్ సనోన్ కూల్ పోజుతో అదరగొట్టింది .. స్టైలిష్ కటౌట్లతో కూడిన వన్‌పీస్ స్విమ్‌సూట్‌లో అమ్మడి అందం అదుర్స్. జుట్టును వదులుగా ముడివేసుకుని ప్రశాంతంగా ఫొటోకు పోజిచ్చింది. ఈ ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో అభిమానులు ఫిదా అయితున్నరు. మొత్తానికి నుపుర్ లుక్ మస్త్ కిర్రాక్...



మణిరత్నం సైలెంట్ స్కెచ్..

విజయ్ సేతుపతి--సాయిపల్లవి జోడీకి జనవరి డేట్ ఫిక్స్?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 28:

మణిరత్నం సినిమా అంటేనే క్రేజ్ మామూలోళ్లకు కాదు .. విజయ్ సేతుపతి, సాయిపల్లవి జోడీగా 'ఇంజి వెల్లమ్' షూటింగ్ సైలెంట్‌గా కంప్లీట్ అయిందంట. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయట. 2027 జనవరి 29న రిలీజ్ ప్లాన్ చేస్తున్నారనే టాక్ సినీ సర్కిల్స్‌లో చక్కర్లు కొడ్తంది. అయితే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. మణిరత్నం మార్క్ మ్యాజిక్‌కు ఈ టాలెంటెడ్ జోడీ తోడైతే.. వెండితెర మీద ఫుల్ కిర్రాక్ ఖాయమే!



'ఫౌజీ' టీజర్‌పై పైటు

షురూ..నేతాజీ ఇష్యూతో ప్రభాస్ సినిమాకు చిక్కులు !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 28



:రెబల్ స్టార్ ప్రభాస్ 'ఫౌజీ' టీజర్ ఇప్పుడు వివాదాల దారిలో పడింది.. నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను చూపించిన తీరుపై ఆయన మనవడు చంద్రకుమార్ బోస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లెటర్ రాసి, టీజర్ తొలగించాలని, విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బహిరంగ క్షమాపణ కూడా చెప్పాలంటున్నారు. మరి కేంద్రం స్పందన ఏంది. చిత్రబృందం కౌంటర్ ఎట్లుంటది.. ఇప్పుడు సినీ సర్కిల్స్‌లో ఇదే హాట్ టాపిక్ గా మారింది



రూ.20 లక్షల బ్యాగ్ చోరీ..

రూ.20 కచోరీ ప్లేటు మాత్రం వదిలేయలే!

ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 28:రాజస్థాన్ జైపూర్‌లో కిర్రాక్ చోరీ జరిగింది.. కచోరీలు తినేందుకు ఆగిన కలెక్షన్ ఏజెంట్ చంపలాల్ స్కూటర్‌పై ఉన్న రూ.20 లక్షల బ్యాగ్‌ను ఇద్దరు దొంగలు ఎత్తుకెళ్లారు. అంతే.. బాధితుడు చేతిలో కచోరీల ప్లేటు పట్టుకునే దొంగల వెంట పరుగెత్తిండు.. ఈ సీన్ సీసీటీవీలో రికార్డయింది. పోలీసుల కేసు నమోదు చేసి దొంగల కోసం గాలిస్తున్నరు. పైసలు పోయినా ప్లేటు మాత్రం వదల్లే.. ఇదేం కచోరీ కమిట్‌మెంట్ అంటున్నరు జనం..

82 ఏళ్ల ముసలామె బైక్ జోరు.. ట్రాక్టర్ కూడా తోల్తూ కిర్రాక్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28



:హర్యానా సుఖ్మ బామ్మ స్టోరీ మామూలోళ్లు కాదు .. 74 ఏళ్లకు సైకిల్ నేర్చుకున్న ఆమె.. ఇప్పుడు 82 ఏళ్ల వయసులో బైక్, ట్రాక్టర్ నడుపుతూ దుమ్మురేపుతున్నరు. మనవడి ఛాలెంజ్‌ను సీరియస్‌గా తీసుకుని సాధన మొదలుపెట్టిన ఆమె.. వయసు అడ్డంకి కాదని ప్రూవ్ చేస్తున్నరు. సోషల్ మీడియాలో ఆమె డ్రైవింగ్ వీడియోలు వైరల్ అవుతుండగా, నెటిజన్లు ఫిదా అవుతున్నరు. "దర్ కోయి నా లాగ్దా" అంటూ దూసుకుపోతున్న సుఖ్మ బామ్మ.. నిజంగానే ధైర్యానికి డూప్లికేట్ లేని అసలు సిసలు ఉదాహరణ..



రూ.10 లక్షల లంచం డిమాండ్.. బంజారాహిల్స్ ఎస్సైకి ఏసీబీ షాక్ !

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 28:లంచం తీసుకుంటేనే కాదు.. డిమాండ్ చేసినా దబిడిదిబిడే .. రియల్ ఎస్టేట్ వ్యాపారిని అరెస్ట్ చేయకుండా ఉండేందుకు రూ.10 లక్షలు అడిగినట్లు వచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ ఎస్సై విజయ్‌ను ఏసీబీ అరెస్ట్ చేసింది. బాధితుడు రూ.2 లక్షలు ఇస్తానని చెప్పి, ఆధారాలతో ఏసీబీని ఆశ్రయించినట్లు సమాచారం. ఇతర కేసుల్లో అరెస్ట్ చేస్తానంటూ ఒత్తిడి తెచ్చారన్న ఆరోపణలపైనా అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తానికి ఖాకీ పవర్ చూపిస్తే సరిపోదు భాయ్.. చట్టం తన పని తాను చేసుకుపోతది!

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396